క్లుప్తంగా

పోలింగ్‌స్టేషన్ల పరిశీలన



పోలింగ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న కమిషనర్

గుత్తి: మున్సిపాలిటీలోని పలు పోలింగ్ స్టేషన్లను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సెక్టార్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, బీఎల్‌ఓలతో కలిసి పలు పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. కోట ఉన్నత పాఠశాల, జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్, ఎంఎస్ హైస్కూల్ తదితర ప్రాంతాల్లోని పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

తాడిపత్రి అర్బన్: పట్టణంలోని విజయనగర్ కాలనీలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైంది. వివరాలు... కాలనీకి చెందిన గౌసియా కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. శుక్రవారం ఉదయం ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌లో మంటలు చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. అయితే అప్పటికే ఇంట్లోని వస్తువులు కాలిపోయాయి. ఘటనలో రూ.7 లక్షల వరకూ నష్టం వాటిల్లినట్లు బాధితురాలు వాపోయింది.

డ్రైనేజీ పనుల పరిశీలన



పనులు పరిశీలిస్తున్న చైర్ పర్సన్ వన్నూర్‌బీ

గుత్తి: మున్సిపాలిటీ పరిధిలోని జంగాల కాలనీ(18వ వార్డు)లో రూ.10 లక్షలతో జరుగుతున్న డ్రైనేజీ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. వార్డు కౌన్సిలర్ అశ్వరాముడు, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ పీరా, నాయకులు సీవీ రంగారెడ్డి, షఫి, అశ్వ మారెన్న, అశ్వనాగప్ప, అశ్వ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

'అవ్వా .. పింఛన్ అందిందా'




వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిటౌన్: 'అవ్వాతాతా.. ఈనెల పింఛన్ సొమ్ము అందిందా' అంటూ ఎమ్మెల్యే తనయుడు, యువనేత కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి వృద్ధులను ఆప్యాయంగా పలకరించారు. గంగాదేవిపల్లిలో ఆయన శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా అంటూ ప్రజలతో ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమానికి జగనన్న ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మరోసారి వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి జగనన్నను సీఎంగా కొనసాగించుకుందాం అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ హనుమంతరెడ్డి, గంగమ్మ ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ ఓబుళరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్లె నాగేశ్వరెడ్డి, వక్ఫ్‌బోర్డ్ సెక్రటరీ బాబా, నాయకులు రాజు, గంగిరెడ్డి, కేశవరెడ్డి, గంగాధర్‌రెడ్డి, రాముడు, రత్నమయ్య, సూర్యుడు, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

13 మందికి గాయాలు

గుత్తి రూరల్: కరిడికొండ గ్రామ శివారులో 44వ నంబర్ జాతీయ రహదారిపై శుక్రవారం వేకువ జామున ఆటో అదుపు తప్పి 13 మందికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలు.. ప్యాపిలికి చెందిన రామంజినమ్మ, సంజమ్మ, లక్ష్మీదేవి, రామాంజినమ్మ, చిన్న ఓబుళేసు, నారాయణమ్మ, ఖాసీం, అదెన్న, శకుంతల, నాగరాజు, జయమ్మ, సుబ్రమణ్యం, సూర్యుడులు పని నిమిత్తం ఆటోలో గుత్తి వైపునకు బయలుదేరారు. కరిడికొండ గ్రామ శివారులో రోడ్డుపై ఓ వ్యక్తి అడ్డురావడంతో డ్రైవర్ అకస్మాత్తుగా బ్రేక్ వేశాడు. ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ఆటోలో ఉన్న 13 మంది గాయపడ్డారు. వారిని స్థానికులు గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారిలో లక్ష్మీదేవి, రామాంజినమ్మను వైద్యుల సూచన మేరకు తీసుకెళ్లారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సౌత్ ఇండియా వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ



ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

గుత్తి: సౌత్ ఇండియా వైజ్ఞానిక ప్రదర్శనలో గుత్తి కోట ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. గత నెల 27 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు విజయవాడలో సౌత్ ఇండియా వైజ్ఞానిక ప్రదర్శన జరిగింది. ఇందులో గుత్తి కోట ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులు బెన్నీ, మహేంద్ర రెడ్డి అత్యంత ప్రతిభ కనబరిచి నాలుగవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. శుక్రవారం కోట ఉన్నత పాఠశాలలో విద్యార్థులు బెన్నీ, మహేంద్ర రెడ్డిని హెచ్‌ఎం సుబహాన్, సీనియర్ ఉపాధ్యాయులు శామ్యూల్ ప్రతాప్, దేశాయి నాగరాజు, భరత్ భూషణ్ అభినందించారు.

సీఎం జగన్‌తోనే గ్రామ స్వరాజ్యం

- ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

గుత్తి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు, రైతులకు గ్రామాల్లోనే అన్ని రకాల సేవలను అందిస్తూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని తెచ్చారని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పి.ఎర్రగుడి గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ విలేజ్ క్లీనిక్, పెద్దొడ్డిలో రైతు భరోసా కేంద్రం, తురకపల్లిలో సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వైవీఆర్ మాట్లాడుతూ సీఎం జగన్ అయ్యాక ఏ ప్రభుత్వంలో జరగనంత అభివృద్ధి గ్రామాల్లో జరిగిందన్నారు. చిన్న చిన్న గ్రామాల్లో కార్పొరేట్ తరహాలో ప్రభుత్వ భవనాలను నిర్మించారన్నారు. ప్రజలు మండల కేంద్రాల్లోని కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయకుండా ప్రజల ముంగిటకే అన్ని రకాల సేవలను అందుబాటులోకి తెచ్చారన్నారు. గ్రామాల్లో ప్రారంభించిన సచివాలయం, రైతు భరో సా కేంద్రం, వైఎస్సార్ విలేజ్ క్లీనిక్‌లను ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యే వైవీఆర్‌ను తప్పెట్లు, మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు బీ.శ్రీనివాస్‌రెడ్డి, మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ప్రవీణ్, బేడల వెంకట్రాముడు, సుభాష్ రెడ్డి, మహలింగ, ఎస్‌సీ.రంగయ్య, సర్పంచ్‌లు మోటా పాపన్న, లక్ష్మీదేవి, విజయలక్ష్మి, సుందరమ్మ, సుమలత, అప్పా వెంకటేష్, వాసుదేవరెడ్డి, ఎంపీటీసీలు చిన్న వీరన్నగౌడ్, సుమలత, స్థానిక నాయకులు విశ్వనాథ్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, సాయినాథ్ రెడ్డి, మోటా నగేష్, దేవేంద్ర, ఉపేంద్ర, సంజీవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, హనుమంతురెడ్డి, రంగస్వామిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రామిరెడ్డి, సత్యం రెడ్డి, గోపాల్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, కొండయ్య, బల రామిరెడ్డి, మదనకామరాజు, రంగస్వామి, అబ్దుల్, లాలునాయక్, బ్రహ్మకుమార్, అరటిపండ్ల చంద్ర, మల్లికార్జున, లక్ష్మీకాంతరెడ్డి, మాజీ సర్పంచ్ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.





ఎర్రగుడి ఆర్బీకే భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, ఎంపీపీ విశాలాక్షి, చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

మృతుల కుటుంబాలకు బీమా చెక్కుల అందజేత

గుత్తి రూరల్: రోడ్డు ప్రమాద మృతులు మాముడూరుకు చెందిన మామిళ్లపల్లి శ్రీనివాసులు, పసులోరు శ్రీరాములు కుటుంబాలను శుక్రవారం ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి వైఎస్సార్ బీమా చెక్కులను అందజేశారు. ఇటీవల గార్లదిన్నె మండలం కల్లూరు శివారులో 44వ నంబర్ జాతీయ రహదారిపై డిసెంబర్ 23న ట్రాక్టర్‌ను వెనుక నుంచి వోల్వో బస్సు ఢీకొట్టడంతో శ్రీనివాసులు, శ్రీరాములు, కండ్లపల్లి చిన్న తిప్పయ్య, కండ్లపల్లి నాగార్జునలు మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుడు మామిళ్లపల్లి శ్రీనివాసులు భార్య మౌనికకు రూ.5 లక్షలు, పసులోరు శ్రీరాములు భార్య లక్ష్మికి రూ.5 లక్షల చెక్కులను అందజేశారు. మిగతా కుటుంబాలకు త్వరలో ఆర్థిక సాయం వచ్చేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామస్తులు కాశీనాథ్, హనుమంతు, తాతయ్య, వీఆర్‌ఓ అబూబకర్ తదితరులు పాల్గొన్నారు.

గుత్తి తహసీల్దార్‌గా భారతి



గుత్తి రూరల్: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహసీల్దార్‌గా బీ.భారతి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న మహబూబ్‌బాషా అన్నమయ్య జిల్లాకు బదిలీపై వెళ్లారు. నంద్యాల జిల్లా పగిడ్యాలలో పని చేస్తున్న బీ.భారతి ఇక్కడికి వచ్చారు. తహసీల్దార్‌కు డిప్యూటీ తహసీల్దార్లు లలిత, శ్రీలత, ఆర్‌ఐ సందీప్, సిబ్బంది స్వాగతం పలికారు.

ఆలూరును కలిసిన ఎంపీడీఓలు



ఆలూరు సాంబశివారెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎంపీడీఓలు

శింగనమల: శింగనమల, నార్పల, బుక్కరాయసముద్రం ఎంపీడీఓలు బీవీ రమణ, ఏసీ రాముడు, శోభరాణి శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి, సేవలు అందించాలని సూచించారు.

జగనన్న పాలనలో సర్వతోముఖాభివృద్ధి



పసులూరులో నాయకులతో కలిసి పర్యటిస్తున్న సమన్వయకర్త వీరాంజనేయులు



కొత్తపల్లిలో మహిళలకు నమస్కరిస్తున్న సమన్వయకర్త వీరాంజనేయులు

- వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజనేయులు

బుక్కరాయసముద్రం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతోందని వైఎస్సార్ సీపీ శింగనమల నియోజక వర్గ సమన్వయకర్త వీరాంజినేయులు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన పి. కొత్తపల్లి, పసులూరు, దండువారిపల్లి, ఏడావులపర్తి, ఓబులాపురం, వడియంపేట, పొడరాళ్ల, బాట్లో కొత్తపల్లి, రేగడి కొత్తూరు, గోవిందపల్లి, భద్రంపల్లి, బోయ కొట్టాల, కొట్టాలపల్లిలో ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డితో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ సామాజిక సమీకరణలో భాగంగా ఆలూరు దంపతులు, నియోజకవర్గ నేతల సహకారంతో తనను పార్టీ అధిష్టానం సమన్వయకర్తగా నియమించిందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తన మీద నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతలను వమ్ము చేయకుండా ప్రజల ఆశీస్సులతో నియోజకవర్గంలో అందరినీ కలుపుకుని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. కుల, మత, పార్టీ భేదం లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇళ్ల వద్దే అందుతున్నాయన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగించేందుకు వైఎస్సార్‌సీపీని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. త్వరలో అనంతపురంలో చేపట్టబోయే సిద్ధం సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భాస్కర్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అంకే నరేష్, వైస్ ఎంపీపీ రామగోపాల్, సర్పంచులు, ఎంపీటీలు, వైఎస్సార్ సీపీ అనుబంధ సంఘాల కన్వీనర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల గుమ్మం వద్దకే సంక్షేమ పథకాలు

యాడికి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజల గుమ్మం వద్దే సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు, యువనేత కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో పర్యటించారు. కాలనీలో గడపగడపకూ వెళ్లి సమస్యలను తెలుసుకోవడంతో పాటు సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో పథకాల కోసం కార్యాలయాల చుట్టూ తిరగలేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడేవారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వలంటీర్ల ద్వారా ఇంటింటికీ సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు. మరోసారి వైఎస్సార్‌సీపీకి ఓటువేసి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకట రామిరెడ్డి, సీనియర్ నేతలు బాలా రమేష్ బాబు, భోగాతి బ్రహ్మానంద రెడ్డి, తూట్రాళ్లపల్లె, లక్షుంపల్లె సర్పంచులు సంజీవ రాయుడు, పద్మనాభరెడ్డి, సింగిల్‌విండో ప్రెసిడెంట్ కొట్టే వెంకటరామిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ శివ ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



యాడికిలో ప్రజలతో మాట్లాడుతున్న కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి

కార్యకర్తలకు అండగా ఉంటాం

పెద్దవడుగూరు: నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కుమారుడు, యువనేత హర్షవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. పి.వీరన్నపల్లికి చెందిన జోగి రాజు, నల్లప్ప లు ఇటీవల జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న హర్షవర్ధన్‌రెడ్డి తో వైఎస్సార్‌సీపీ సీనియర్‌నేత గూడూరు సూర్యనారాయణరెడ్డి కలిసి శుక్రవారం అనంతపురంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. వైద్యఖర్చులకు రూ.20 వేలు అందించారు.

కసాపురం వంతెనకు మోక్షం

గుంతకల్లు: గుంతకల్లు నుంచి కసాపురం మీదుగా కర్నూలుకు వెళ్లే రహదారిలో సత్యనారాయణపేట వద్ద రైల్వే మోరీ విస్తరణకు రైల్వే బోర్డు నుంచి నివేదకలను పంపాలని ఎస్‌సీఆర్ జీఎంకు ఆదేశాలు జారీ అయినట్లు డివిజన్ కార్యాలయ వర్గాలు తెలిపాయి. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ నుంచి డీఆర్‌ఎం వినత్‌సింగ్‌కు పూర్తి నివేదకలను పంపాలని ఆదేశాలు జారీ చేశారు. ఇటీవలే ఈ విషయమై గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్‌జైన్, సంబంధిత జోనల్ అధికారులతో కలిసిన విషయం తెలిసిందే. గుంతకల్లు–గుత్తి సెక్షన్‌లోని రైలు వంతెన నం.871 వద్ద విస్తరణ నిర్మాణానికి ఎంత మొత్తం అవసరం, ఏ విధంగా నిర్మాణం చేపడతారు తదితర వాటిపై వెంటనే ప్రతిపాదనల నివేదకలను రైల్వేబోర్డుకు పంపాలని ఆదేశించినట్లు సమాచారం.

వంతెన వెడల్పు పెంచండి

కసాపురం వంతెన విస్తరణ పనులపై రైల్వే బోర్డు నుంచి ఆదేశాలు అందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి డీఆర్‌ఎం వినీత్‌సింగ్‌ను శుక్రవారం కలిశారు. సత్యనారయణపేటలోని కసాపురం రైల్వే మోరీ (నం.871) చాలా ఇరుకుగా ఉండటంతో వాహనాలు స్తంభించిపోయి వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వాహన రాకపోకలకు విశాలమైన వంతెన నిర్మించేలా ప్రతిపాదనలు తయారు చేయాలని విజ్ఞప్తి చేశారు. గతనెల 31న జీఎం అరుణ్‌కుమార్ జైన్‌కు అనంతపురం ఎంపీ తలారీ రంగయ్య, తాను కసాపురం వంతెన విస్తరణ పెంపుపై లేఖ పంపినట్లు డీఆర్‌ఎంకు ఎమ్మెల్యే తెలియజేశారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు సీఎం బాషా తదితరులు పాల్గొన్నారు.



డీఆర్‌ఎంతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వైవీఆర్

ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన డీఎస్పీ

గుంతకల్లుటౌన్: ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డిని డీఎస్పీ శివభాస్కర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం, పండ్లు అందజేశారు. నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణకు పాటుడుతూ ప్రజలకు విశిష్ట సేవలందించాలని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సీఐలు మహేశ్వర్‌రెడ్డి, రామసుబ్బయ్య గణేష్, వెంకటరామిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఎస్‌ఐలు ఉన్నారు.

గుంతకల్లు రూరల్: గుంతకల్లు డీఎస్పీ శివ భాస్కర్‌రెడ్డి శుక్రవారం ఉదయం కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో స్వామికి పూజలు నిర్వహించిన అర్చకులు డీఎస్పీకి స్వామి తీర్థప్రసాదాలను అందజేశారు.



ఎమ్మెల్యే వైవీఆర్‌కు పుష్పగుచ్ఛాన్ని అందిస్తున్న డీఎస్పీ శివభాస్కర్‌రెడ్డి

పుట్లూరు ఎస్ఐగా హేమాద్రి

పుట్లూరు: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా హేమాద్రి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా ఇక్కడ ఎస్ఐగా పని చేస్తున్న దిలీప్‌కుమార్‌ను అనంతపురం ట్రాఫిక్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో హేమాద్రిని నియమించారు. ఈ సందర్భంగా ఆయన మండల పరిస్థితులపై పోలీస్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.



వసతుల కల్పనకు చర్యలు



మాట్లాడుతున్న ఎంపీపీ సునీత

బుక్కరాయసముద్రం: గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు అధికారులు, ప్రజా ప్రతి నిధులు సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎంపీపీ సునీత పేర్కొన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో మండల సరసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని అధికారులు గ్రామాల్లో తాగునీటి ఎద్దటి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించేలా చొరవ తీసుకోవాలని సూచించారు. ప్రజాప్రతినిధులు గ్రామాల్లో ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ దామోదరమ్మ, ఏఓ శ్రీవాణి, ఏఓ శ్యాం సుందర్‌రెడ్డి, డాక్టర్లు శ్రీహర్ష, లక్ష్మి స్వాతి, ఏపీఓ పోలేరయ్య, ఉద్యాన అధికారి శైలజ, ట్రాన్స్ కో ఏఈ ప్రతాప్‌కుమార్, అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మకర్తల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

తాడిపత్రి అర్బన్: పట్టణంలోని బుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి నియామయం కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆలయ ఈఓ బాబు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గలవారు 20 రోజుల్లోపు దేవదాయశాఖ సహాయ కమిషనర్ కార్యాలయం, అనంతపురంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఎంపీడీఓల బాధ్యతల స్వీకరణ



బీవీ రమణ (శింగనమల)



శోభారాణి (బీకేఎస్)



దస్తగిరి (పుట్లూరు)



శ్రీనివాసరావు (పామిడి)



గోపీకృష్ణ (పెద్దవడుగూరు)



సావిత్రి (యాడికి)

శింగనమల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓగా బీవీ రమణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న ఎంపీడీఓ నిర్మలాకుమారి వైఎస్సార్ కడప జిల్లాకు బదిలీ అయ్యారు. కర్నూలు జిల్లా పగిడ్యాల మండలం నుంచి బీవీ రమణ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ప్రజాప్రతినిధుల సహకారంలో మండలాభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

బుక్కరాయసముద్రం: ఎంపీడీఓగా శోభారాణి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న జ్యోత్స్న వైఎస్సార్ జిల్లాకు బదిలీపై వెళ్లారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు ఎంపీడీఓగా పని చేస్తున్న శోభారాణి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శోభారాణి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి పని చేస్తామన్నారు.

పెద్దవడుగూరు: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓగా శుక్రవారం గోపీకృష్ణ బాధ్యతలు చేపట్టారు. ఇది వరకు ఇక్కడ పని చేస్తున్న ఎంపీడీఓ కుల్లాయిస్వామి కడప జిల్లాకు బదిలీ అయిన విషయం తెలిసిందే. ఏపీఓ పుల్లారెడ్డి, సీనియర్ సహాయకులు శేషారెడ్డి ఎంపీడీఓకు శుభాకాంక్షలు తెలిపారు.

పామిడి: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓగా ఏ శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీఓ డీ ప్రభాకర్‌నాయక్ అన్నమయ్య జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కర్నూలు జిల్లా గడివేముల నుంచిశ్రీనివాసరావు ఇక్కడకు వచ్చారు.

యాడికి: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓగా కె. సావిత్రి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న లక్ష్మీనారాయణ కర్నూలు జిల్లా ఆస్పరికి బదిలీపై వెళ్లారు. కర్నూల్ జిల్లా తుగ్గలిలో పని చేస్తున్న సావిత్రి ఇక్కడికి వచ్చారు. నూతన ఎంపీడీఓకు ఏఓ నాగేశ్వరరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

తాడిపత్రిటౌన్: తాడిపత్రి ఎంపీడీఓగా నరసింహరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డి పాలెం నుంచి బదిలీపై ఇక్కడికొచ్చారు. ఇక్కడ పని చేసిన రంగారావు కడప జిల్లాకు బదిలీపై వెళ్లారు.

పుట్లూరు: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓగా దస్తగిరి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నంద్యాల జిల్లా పాణ్యం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. మండలంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

గుత్తి రూరల్: గుత్తి ఎంపీడీఓగా ఎం.శ్రీనివాసులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న చిత్రా శ్రీనివాసులు ఉద్యోగ విరమణ చేసిన విషయం తెలిసిందే. కర్నూలు జిల్లా డోన్‌లో పని చేస్తున్న ఎం.శ్రీనివాసులు ఇక్కడికి బదిలీ చేశారు. ఎంపీడీఓకు ఈఓఆర్డీ శివాజీరెడ్డి, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎంపీడీఓ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డిని గుంతకల్లులోని స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'తో పేదలకు భరోసా

బుక్కరాయసముద్రం: జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు భరోసా కలుగుతోందని వక్తలు పేర్కొన్నారు. బొమ్మలాటపల్లిలో శుక్రవారం సర్పంచ్ సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు 458 మంది పేదలకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ప్రజలకు ఆరోగ్య సంరక్షణపై సూచనలు చేశారు. డాక్టర్లు వినోద్ కుమార్, నవ్యశ్రీ, నారాయణస్వామి, సీహెచ్‌ఓ మోహన్‌బాబు, హెల్త్ ఎడ్యుకేటర్ పర్వీన్ పాల్గొన్నారు.

యల్లనూరు: జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు ఆరోగ్య రక్షగా మారిందని సర్పంచ్ విజయలక్ష్మి అన్నారు. పెద్దమల్లేపల్లిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు లోకేష్, శశికళ 432 మందికి పరీక్షలు నిర్వహించడంతోపాటు మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వీర్రాజు, సీహెచ్‌ఓ మధుకుమార్, సూపర్‌వైజర్ హాజీవలి, ఆరోగ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దవడుగూరు: పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని పెద్దవడుగూరు పీహెచ్‌సీ వైద్యులు శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం చిత్రచేడు పంచాయతీ కార్యాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. గ్రామంలోని 473 రోగులకు ఉచితంగా వైద్యం అందించడంతో పాటు మందులను పంపిణీ చేశారు.



బీకేఎస్ మండలం బొమ్మలాటపల్లిలో వృద్ధురాలికి పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

దుకాణాలు, హోటళ్లలో కమిషనర్ విస్తృత తనిఖీలు

గుత్తి: మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పలు దుకాణాలు, హోటళ్లు, వాటర్ ప్లాంట్లు తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న దుకాణం దారులు, హోటళ్ల నిర్వాహకులపై జరిమానా విధించారు. అపరిశుభ్రమైన వాటర్ క్యాన్‌లను సరఫరా చేస్తున్న ఓ ఆటోను సీజ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడిపే హోటళ్లు , దుకాణాలు, వాటర్ ప్లాంట్ల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

కుష్టు అంటు వ్యాధి కాదు

గుత్తి: కుష్టు అంటు వ్యాధి కాదని గుత్తి డివిజనల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు అన్నారు. గుత్తి ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం స్పర్శ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కుష్టుపై రోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వ్యాధి పట్ల రోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆరు మాసాలు మందులు వాడితే వ్యాధిని దూరం చేయవచ్చునన్నారు. వైద్యులు ఎల్లా రాముడు, విష్ణుమూర్తి, పరమేష్, సిబ్బంది చంద్రిక, పరిమళ తదితరులు పాల్గొన్నారు.